**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము**

**సంక్షిప్తి**

ఖైదీలు – **ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము** – **రాయపాటి వెంకట రెడ్డి, ఖైదీ నెంబర్.4438** – పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

---

**ఆంతరంగిక ( పెరోలు & హెచ్ ఆర్ సి ) శాఖ**

**జి.ఓ.ఆర్.టి.నెంబర్. 663** **తేది:26.07.2021**

**ఈ క్రింది వాటిని చూడండి:-**

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.572, ఆంతరంగిక (పెరోలు& హెచ్ ఆర్ సి) శాఖ, తేదీ: 25.06.2021.
2. రాయపాటి వెంకట రెడ్డి, ఖైదీ నెంబర్.4438, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, గారి ధరఖాస్తును డా.యం.సుధీర్ రెడ్డి, యం.యల్.ఏ, జమ్మలమడుగు నియోజకవర్గం వారి ద్వార, తేదీ: 12.07.2021.

-000-

ఉత్తరువు **:-**

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము జైలులో వుంచిన **రాయపాటి వెంకట రెడ్డి, ఖైదీ నెంబర్.4438**, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.572, ఆంతరంగిక ( పెరోలు & హెచ్ ఆర్ సి ) శాఖ, తేదీ:25.06.2021** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి మరి కొంత కాలం అనగా **29.07.2021 నుండి 12.08.2021** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది **మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్వులు ఇవ్వబడవు.** ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, వై.యస్.ఆర్ జిల్లా, కడప, వారిని** ఆదేశించడమైనది.

**( ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట )**

**కుమార్ విశ్వజిత్**

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి**

ఈ క్రింది వారికీ:-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, ఖైదీల వ్యవసాయాక్షేత్రం, అనంతపురము, అనంతపురము జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, వై.యస్.ఆర్ జిల్లా, కడప.

అదనపు జిల్లా ప్రొబేషను అధికారి, ప్రొద్దుటూరు, వై.యస్.ఆర్ జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, గులాబితోట , దుర్గాపురం,

విజయవాడ, కృష్ణా జిల్లా ,ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : రాయపాటి వెంకట రెడ్డి, ఖైదీ నెంబర్.4438.

కొడిగాండ్లపల్లి – గ్రామము, ముద్దనూరు – మండలము, కడప, వై.యస్.ఆర్ జిల్లా.

// **ఉత్తరువు ద్వారా పంపడమైనది** //

**విభాగాదికారి**